# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 174 | వరంగల్ | ఆదివారం, 29 మార్చి 2026 | పేజీలు : 02






## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ, పాలకుర్తి వాణి:** పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.శనివారం జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మండల పరిధిలో గల జెడ్పీఎస్ఎస్, అలాగే అదే మండలంలోని ఛాగల్ గ్రామం లోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్షకు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, ఇతర మౌలిక వసతులు, ఆరోగ్య శిబిరం వంటి వాటి గురించి ఆరా తీశారు.






## అంగన్వాడీలలో చిన్నారులకు 'తొలిముద్ద' ప్రారంభం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ "తొలి ముద్ద" ప్రారంభమైంది. ఈ ప్రథకం ద్వారా పిల్లలకు రెడీ టూ కుక్ ఫుడ్(ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనున్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. సీఎం మాట్లాడుతూ.. 'ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుంది. పౌష్టికాహారం లేకపోవడం వల్లే అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది' అని CM పేర్కొన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








## సూల్ ప్రహరీ గోడకు భూమి పూజ

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండలంలోని తొర్రూరు (జె) గ్రామంలోని రూ.22 లక్షల ఈజీఎస్ నిధులతో హై స్కూల్ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) కు ఉప సర్పంచ్ గోనె కిరణ్ భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి, పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్, అనుముల మల్లారెడ్డి, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మౌనిక, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనే నైస్ రెడ్డి, రాష్ట్ర ఓ బి సి కార్యదర్శి పులి గణేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కనకరాజు, చిలువేరి బాలరాజు, గోనె దామోదర్ రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్, వార్డ్ మెంబర్లు పోగు రాములు, కత్తుల నబితా నాగరాజు, పసులాది వెంకన్న, గోనె సుశీల, ఎల్లయ్య, చిలువేరి సంపత్, కె. ప్రభాకర్, పి అబ్బయ్య మాజీ సర్పంచ్, గోనె మహేందర్, ఇంతలా మధు, గోన సోమయ్య, గుర్రం రామ చంద్రు, పి కొమురయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ పోలీస్ రేంజ్ కార్యాలయ

# నూతన భవనం ప్రారంభం

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రేంజ్ కార్యాలయంలో రేంజ్ పోలీస్ అధికారులకు సంబంధించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగుతున్నాయి. పోలీస్ అధికారుల శాఖపరమైన సమస్యలపై రేంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, పనితీరులో పారదర్శకంగా, పరిపాలన బాధ్యతాయుతమైన పనితీరు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్ర పాల్గొన్నారు.

## నడిరోడ్డు పై కారు దగ్ధం



**యాదాద్రి, పాలకుర్తి వాణి:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పరిధిలో ఓ కంపెనీ సమీపంలో కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే.. ఓ కారు వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రయాణం మధ్యలోనే కారులో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. వెంటనే వాహనం నుంచి బయటకు దిగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మంటలు వేగంగా వ్యాపించడంతో కారు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.



## విద్యార్థినిగా మారిన మహిళా ఎస్సై అమూల్

**భూపాలపల్లి, పాలకుర్తి వాణి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. టేకుమట్ల మహిళా ఎస్సై అమూల్య, విద్యార్థిని వేషధారణలో (స్టూడెంట్ గెటప్) పరీక్షా కేంద్రం వద్ద ప్రత్యక్షమయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థినులను వేధిస్తున్న ఆకతాయిల ఆట కట్టించేందుకు ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఖాకీ యూనిఫాం వదిలి, ఎరుపు రంగు డ్రెస్సులో చేతిలో పుస్తకాలు పట్టుకుని సాధారణ విద్యార్థినిలా వెళ్లారు. పోలీసులు ఏ రూపంలోనైనా మన పక్కనే ఉంటారని నిరూపించిన ఎస్సై అమూల్య ధైర్యాన్ని, సమయస్ఫూర్తిని స్థానికులు అభినందిస్తున్నారు. ఇది ఆకతాయిలకు ఒక గట్టి హెచ్చరిక అని వారు పేర్కొంటున్నారు.




## ప్రాణాంతక రక్తనాళ వ్యాధిపై విజయం

- **మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్యబృందం ప్రతిభ**

**నమస్తే, జనగామ :** ప్రాణాలకు ముప్పుగా మారే అరుదైన రక్తనాళ వ్యాధిని సమయానికి గుర్తించి విజయవంతంగా శస్త్రచికిత్స చేసి ఓ మహిళ ప్రాణాలను యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు కాపాడారు. 52 ఏళ్ల మహిళకు ఇన్‌ఫ్రారెనల్ అబ్డామినల్ ఆఒర్టిక్ అన్యూరిజం అనే ప్రమాదకర వ్యాధి నిర్ధారణ అయింది. ఈ వ్యాధిలో ప్రధాన రక్తనాళం బలహీనమై ఎప్పుడైనా పగిలే ప్రమాదం ఉండటంతో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. పొట్ట నొప్పి వెన్నుపూస వరకు వ్యాపించడం వంటి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన రోగిని వైద్యులు సమగ్రంగా పరీక్షించి సమస్యను తొందరగా గుర్తించారు. డా. రంజిత్ కుమార్ ఆనందసు ఆధ్వర్యంలో ఆఒర్టోఇలియాక్ బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ఐసీయూలో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి హైపోవోలెమిక్ షాక్, కిడ్నీ సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించారు. క్రమంగా రోగి ఆరోగ్యం మెరుగుపడి సాధారణ స్థితికి చేరుకోవడంతో వైద్యులు డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, "ఇలాంటి రక్తనాళ వ్యాధులను సమయానికి గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు" అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సై ప్రమోద్ కుమార్

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్క వాహన దారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ప్రమోద్ కుమార్ ఒ ప్రకటనలో తెలిపారు. అరైవ్ అలీవ్ భాగంగా అదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్క వాహన దారుడు ఉచితి కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అయన కోరారు.





## డబుల్‌బెడ్ రూం ఇళ్లలోకి సిరిసన్నగూడెం వాసులు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం సిరిసన్నగూడెంలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలు రెండేళ్ల క్రితమే పూర్తయ్యాయి. ఇప్పటికీ ఆయా నిర్మాణాలను పేదలకు పంపిణీ చేయలేదు. మూడు రోజుల క్రితం సిరిసన్నగూడెం ప్రజలు రాత్రికి రాత్రే వాటిలోకి ప్రవేశించారు. అధికారులు వెళ్లి సముదాయించిన ప్రయోజనం లేకపోయింది. దీంతో పలువురు నిరుపేదలు న్యాయం చేయాలని కోరుతున్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341